మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 24 అక్టోబరు 2024 పేజీలు 8


# కష్టబడ్డ కార్యకర్తకు కాంగ్రెస్‌లో గుర్తింపు

- ముడా చైర్మన్ లక్ష్మణ్‌ను అభినందించిన మంత్రి జూపల్లి
- ప్రతిపక్షాల అరోపణలన్నీ సొల్లు కబుర్లే
- సమీకరణలతోనే పదవులు సాధ్యం : యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** క్షేత్రస్థాయి నుండి పార్టీ కోసం కష్టబడ్డ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పది ఏండ్ల పాటు రాష్ట్రాన్ని దోపిడి చేసిన బిఆర్‌యస్ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉందని ఆ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలన్ని సొల్లు కబుర్లే అని ఆయన విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జెజెఆర్ ఫంక్షన్ హాల్‌లో మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా లక్ష్మణ్ యాదవ్ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్ రెడ్డి లక్ష్మణ్ యాదవ్ చే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి జూపల్లితో పాటు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో లక్ష్మణ్ యాదవ్ మొదటి నుండి పార్టీ కోసం విశేషంగా కృషి చేస్తున్నారు అని ఆయన సేవలను గుర్తించి సామాజిక సమీకరణల నేపథ్యంలో ముడా చైర్మన్‌గా అవకాశం లభించింది అని తెలిపారు. మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్ల మున్సిపాలిటి పరిధిలో 149 గ్రామాల ప్రజలకు ముడా ద్వారా సేవలందించే అవకాశం ఉందన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికునిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. లక్ష్మణ్ యాదవ్ ముడా చైర్మణ్‌గా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ సమీకరణాలతో పార్టీలో నామినేటెడ్ పోస్టులు దక్కుతాయి అని ఇందులో ఎవ్వరికి ఎలాంటి అపోహాలు వద్దు అని సూచించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఎంతోమంది నాయకులు పార్టీ కోసం శ్రమించారు అని ఏదో ఒక రోజు వారికి తగిన న్యాయం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తాము అని హామీ ఇచ్చారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనురూద్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బిసీలకు ప్రధాన్యత ఇచ్చేందుకు ఇక్కడ ముడా చైర్మన్ పదవి కట్టబెట్టడం జరిగిందని అన్నారు. తిరుపతిలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల లెటర్‌ప్యాడ్ పట్టించుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో అందరు ఎమ్మెల్యేలు కలుపుకొనిపోయి ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై ఒత్తిడి తీసుకొస్తాము అని తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు మధుసుదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ముడా చైర్మన్ పదవి అందరి అభిప్రాయం మేరకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనీల్ కుమార్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ ఫైనాస్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, మార్కెడ్ యార్డ్ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రీ ప్రైమరీ స్కూళ్లను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

## - మోడల్ అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రీ ప్రైమరీ స్కూళ్లను ఆదర్శంగా తీర్చిదిద్దాలని నారాయణపేట కలెక్టర్ సిక్త నాయక్ ఆదేశించారు జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్‌లో కొనసాగుతున్న మోడల్ ప్రీ స్కూల్అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. ఆ కేంద్రంలోని నర్సరీ, ఎల్‌కేజీలలో అంగన్వాడి టీచర్లు చిన్నారులకు ఆటల ద్వారా చెబుతున్న పాఠాలను ఆమె పరిశీలించారు. కేంద్రంలో ఎంతమంది చిన్నారులు ఉన్నారని, అంగన్వాడి కేంద్రాన్ని ప్రీ స్కూల్ గా మార్చిన తర్వాత ఎలాంటి మార్పు వచ్చిందని డి డబ్ల్యు ఓ జయను అడిగారు. ప్రీస్కూల్ ఏర్పాటు చేయడంతో పిల్లల సంఖ్య చాలా పెరిగిందని, తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్లకు బదులుగా ప్రీ స్కూల్‌కు తమ పిల్లలను పంపిస్తున్నారని జయ తెలిపారు. చిన్నారులను నర్సరీ, ఎల్‌కేజీలలో ఎలా కూర్చోబెడుతున్నారని కలెక్టర్ అడగగా, చిన్నారుల వయసును బట్టి ఆయా తరగతులకు ఎంపిక చేసుకుంటున్నామని అంగన్వాడి టీచర్లు తెలిపారు. తర్వాత కలెక్టర్ ప్రీస్కూల్ లోని వంటగదిని, నిత్యవసర సరుకులు, గుడ్లను పరిశీలించి చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. అయితే రూ. 5 లక్షలతో మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఓ మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిడబ్ల్యుఓ కు తెలిపారు. అనంతరం కలెక్టర్ మండలంలోని జాజాపూర్ ఎస్సీ వాడలో గల మరో అంగన్వాడి ప్రీ స్కూల్ కు వెళ్లి అక్కడి చిన్నారుల బోధన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఆ కేంద్రంలో గోడలపై రాసిన తెలుగు, గణితం, ఇంగ్లీష్ భాషల అక్షర మాలను చూసి, పెద్ద పెద్ద అక్షరాలతో అక్షరమాలలు ఉండాలని కలెక్టర్ సూచించారు. ఓ చిన్నారి చెప్పిన కోడి పిల్ల కథను విని ఆ చిన్నారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కేంద్రంలో రాసిన పక్షుల పేర్లు తప్పుగా ఉండటాన్ని కలెక్టర్ తప్పు పట్టారు. కాగా కేంద్రంలో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్ లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ నిధులద్వారా విద్యుత్ సౌకర్యం ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్రంలో శ్యామ్ మ్యామ్ పిల్లలు ఎంతమంది ఉన్నారని అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం వెలుపల కూడా చిన్నారులను ఆకర్షించే విధంగా బొమ్మలు వేయించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, డిడబ్ల్యుఓ జయ, సిడిపిఓ వెంకటమ్మ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధే అజెండాగా పని చేయాలి

- గెలిచేవరకే రాజకీయాలు చేయాలి
- జడ్చర్ల సమగ్రాభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలి
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- రూ.47కోట్లతో అమృత్ పథకానికి శంకుస్థాపన





**జడ్చర్ల, మేజర్ న్యూస్:** ఎన్నికల్లో గెలిచేవరకే రాజకీయపార్టీలను గురించి మాట్లాడాలని, గెలిచాక పార్టీలకు అతీతంగా అందరూ అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. జెండాలు వైరైనా అందరి అజెండా జడ్చర్ల అభివృద్ధే కావాలని పిలుపు నిచ్చారు. జడ్చర్ల పట్టణంలో తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపర్చుడం కోసం రూ.47 కోట్లతో చేపట్టిన అమృత్ పథకానికి బుధవారం అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్లలో తాగు నీటి కొరత ఉందనే విషయం తన దృష్టికి కూడా వచ్చిందని చెప్పారు. మిషన్ భగీరథ పథకంలో తరచుగా తలెత్తున్న సాంకేతిక సమస్యలతో తాగు నీటి సరఫరాకు అంతరాయాలు ఏర్పడుతున్నాయని, ఇటీవల దసరా పండుగ సమయంలోనూ పట్టణ వాసులు తాగునీటి కోసం ఇబ్బందులు పడ్డారని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో మోటార్లు మారిస్తే తప్ప నీటి సరఫరా మెరుగుపడదని, దాని కోసం కావాల్సిన రూ.3 కోట్లు మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కూడా కోరామన్నారు. ప్రస్తుతం జడ్చర్లలో రూ.47 కోట్లతో అమలు చేస్తున్న అమృత్ పథకంలో రూ.20 కోట్లు కేంద్ర ప్రభుత్వానివి కాగా రూ.27 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానివని వివరించారు. ఈ పథకంలో భాగంగా 56 కి.మీ. పొడవైన తాగు నీటి పైప్ లైన్లను ఏర్పాటు చేస్తారని, ఎర్రగుట్ట, నిమ్మబావిగడ్డ, సిగ్నల్ గడ్డ, క్లబ్ రోడ్, బ్రహ్మంగారి గుడి, జాతీయ రహదారి సమీపాల్లో 5 లక్షల నుంచి 15 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన ట్యాంకులను నిర్మిస్తారని అనిరుధ్ రెడ్డి వివరించారు. దీనివల్ల జడ్చర్ల పట్టణంలో 58 లక్షల లీటర్ల తాగు నీటి సామర్థ్యం పెరుగుతుందన్నారు. పట్టణంలో మొత్తం 7954 నల్లాల ద్వారా ఈ నీటిని ప్రజలకు అందిస్తారని చెప్పారు. రాబోయే వేసవి నాటికి ఈ పనులన్నీ పూర్తవుతాయని, దీంతో జడ్చర్లలో తాగు నీటి సమస్య శాశ్వతంగా తీరిపోతుందని అభిప్రాయపడ్డారు. ఇది కాకుండా జడ్చర్ల పట్టణంలో వర్షపు నీటిని మళ్లించే డ్రైన్లు, 27 వార్డుల్లోనూ సిమెంటు రోడ్ల నిర్మాణానికి రూ.22 కోట్లు ఇటీవలే మంజూరు చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఈ పనులన్నింటినీ ఓపెన్ టెండర్ల ద్వారానే పూర్తి చేయించడం ద్వారా వాటిలో నాణ్యత తగ్గకుండా చూస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో జడ్చర్ల మున్సిపాల్టీకి కోట్లాది రుపాయలు మంజూరైనట్లు జీవోలు వచ్చినా వాటికి సంబంధించిన పనులు మాత్రం జరగలేదని విమర్శించారు. ప్రస్తుతం మంజూరైన నిధులు కాకుండా మరో రూ.70 కోట్ల పనులు మంజూరుకు సంబంధించిన దస్త్రం ప్రభుత్వ పరిశీలనలో ఉందని ఈ నిధులు కూడా వస్తే జడ్చర్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కాగా ఎన్నికల్లో గెలిచే వరకే ఎవరైనా రాజకీయాల గురించి చూసుకోవాలని, గెలిచిన తర్వాత తమ పార్టీ జెండా ఏదైనా అందరి అజెండా

మిగతా 2లో

## అభివృద్ధే అజెండాగా పని చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కేవలం అభివృద్ధి మాత్రమే కావాలని అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. జడ్చర్లను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. తమ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు కూడా నియోజకవర్గ అభివృద్ధి కే ప్రాధాన్యత ఇవ్వాలని తాను కోరుతున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ ఇంచార్జ్ చైర్పర్సన్ సారిక, పబ్లిక్ హెల్త్ డిఇఇ మల్లేష్, మెఘా ఇంజనీరింగ్ సంస్థకు చెందిన ప్రతినిధులు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సీనియర్ మేటీలను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలి

### - డిఆర్డిఏ పిడికి వినతి పత్రం అందజేత



**నారాయణపేట మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న సీనియర్ మేటీలను ఫీల్డ్ అసిస్టెంట్లు గుర్తించాలని బుధవారం రోజు డిఆర్డిఏ పిడి మొగులప్పకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ అధ్యక్షులు బాలప్ప సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎఫ్ఏ లు లేని గ్రామాలలో సీనియర్ మేటిలే కూలీలకు ఉపాధి కల్పిస్తున్నారని కనుక సీనియర్ మేటీలని క్షేత్ర సహాయకులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని డిఆర్డిఏ పి డి గారికి కోరారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ మీరు విన్నవించిన సమస్యను కలెక్టర్ దృష్టికి మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో సీనియర్ మేటిల జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ యూనియన్ నాయకులు,లక్ష్మయ్య, నాగరాజు, అప్సర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు రక్త నమూనాలు సేకరణ

### - సహాయ సంచాలకులు డాక్టర్ కరుణశ్రీ



**చారకొండ: మేజర్ న్యూస్ :** పశువులకు గాలికుంటు టికా నివారణలో భాగంగా బుధవారం మండలంలోని ఎర్రవల్లిలో సహాయ సంచాలకులు ఏడీడీఎల్ డాక్టర్ కరుణశ్రీ ఆధ్వర్యంలో పశువులకు రక్త నమూనాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కరుణశ్రీ మాట్లాడుతూ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ఇవ్వకముందు ఒకసారి టీకాలు ఇచ్చిన 21 రోజుల తర్వాత ఒకసారి రక్త నమూనాలను సేకరించి మహబూబ్ నగర్ లో పరీక్షలు చేసి ఇట్టి నివేదికలను రాష్ట్ర వెటర్నరి బైలాజికల్ రిసర్చ్ యూనిసైట్ (ఏబీఆర్ ఐ) కు పంపించడం జరుగుతుందని అన్నారు. అట్టి రిపోర్టును జిల్లా, మండల పశువైద్యాధికారులకు పంపియడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ శివకుమార్, వీఎల్ వో షేక్ మదర్, ఎల్ఎస్ఏ వెంకటేశ్వర్లు, వోఎస్ శివరాం, గోపాలమిత్ర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు 40 వేల ఆర్థిక సహాయం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణానికి చెందిన రైతు క్యాతన్ పల్లి ఆశప్పకు విద్యుత్ శాఖ 40 వేల రూపాయల ఆర్థిక సహాయం బి కే ఎస్ నాయకుల సమక్షంలో చెక్కు అందజేశారు కృతన్ పల్లి ఆశప్ప అనే రైతు కు సంబంధించిన ఎద్దు విద్యుత్ షాక్ తో 2019 సంవత్సరం లో మరణించింది. విద్యుత్ శాఖ స్పందించి ఆ రైతు కు తక్షణ సహాయం క్రింద 40000 వేల రూపాయలు భారతీయ కిసాన్ సంఘం ద్వారా ఇప్పించడం జరిగినదని కిసాన్ సంఘ్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి కే ఎస్ జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి, జిల్లసహాయ కార్యదర్శి ప్రభు మిస్కీన్,పట్టణ అధ్యక్షులు ఆకులవెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలి

### - ప్రతి ఫిర్యాదు పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి - నర్వ పోలీస్ స్టేషన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





**నర్వ మేజర్ న్యూస్:** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్, నేరాల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నర్వ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ. బుధవారం రోజు వార్షిక తనిఖీల్లో భాగంగా నర్వ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో నమోదు అవుతున్న కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో సిడి ఫైల్స్, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించి, కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. స్టేషన్ రికార్డ్స్ , వర్టికల్స్ అమలు తీరు, స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్, పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సి.డి ఫైల్స్ లను స్టేషన్లో ఎక్కువగా ఏ ఏ కేసులు నమోదు అవుతున్నయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి ప్రతి ఫిర్యాదు పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అనంతరం విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని,విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సస్సంబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపివో ల దగ్గర ఉండాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు. బ్లూ కోల్ట్ సిబ్బంది డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని, రాత్రి సమయాల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై ,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు.సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, నర్వ ఎస్సై కుర్మయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సకలజనుల సమ్మె కేసులు ఎత్తి వేయాలి -టిఎన్జీవో ప్రధాన కార్యదర్శి చంద్రా నాయక్




**పాలమూరు మేజర్ న్యూస్ :** 2011 లో స్వరాష్ట్ర సాధనకై జరిగిన సకలజనుల సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగులపై పెట్టిన కేసులను ప్రభుత్వం ఎత్తివేయాలి టీఎన్జీవో ల సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రా నాయక్,సెంట్రల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సాయిలుగౌడ్, చంద్రకాంత్రెడ్డిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.స్థానిక పారిశ్రామిక వాడలోని ఫోరం కార్యాలయంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలకు కేసులు ఉన్నవని కోర్టుకు హాజరు కావాలని సమన్లు జారీ చేశారని,ఇందులో అత్యధికంగా ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారని, చాలా మంది వృద్ధులు నడువలేని స్థితిలో,అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వారే ఉన్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు.గత ప్రభుత్వం రాష్ట్ర సాధన ఉద్యమంలో నమోదైన కేసులను ఎత్తి వేస్తామని హామీ ఇచ్చి,మాట తప్పిందని, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కలుగు చేసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కేసులను ఎత్తి వేయాలని వారు కోరారు.అంతకుముందు వినియోగదారుల హక్కుల ఫోరం అధ్యక్షుడు, న్యాయవాది ఆడమ్స్ చట్టాలు,హక్కుల గురించి వివరించారు.ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిబి పాల్,ఆర్.నారాయణ,ఉమేష్ కుమార్, లలితమ్మ, భీమమ్మ, నాగాంజనేయులు, బుచ్చన్న, నస్కంటి నాగభూషణం లు పాల్గొన్నారు.

## శ్రీ, కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు కట్టు దిట్టమైన భద్రత కల్పిస్తాం : జిల్లా ఎస్పీ జానకి





**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** ఈనెల 31 నుంచి ప్రారంభం కానున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ జానకి తెలిపారు.బుధవారం శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆమె పరిశీలించారు.ఈ బ్రహ్మోత్సవాల కు వచ్చే భక్తులకు అనుగుణంగా పోలీస్ సిబ్బందిని నియమిస్తామని ఆమె తెలిపారు ఈ బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల మహోత్సవానికి పోలీసు బందోబస్తు పై అధికారులు అడిగి తెలుసుకున్నారు.స్వామి వారి ఉద్దాల ను తీసుకొచ్చే రహదారులను ఎస్పీ పరిశీలించారు.పల్లమర్రి నుంచి చాట, చిన్న వడ్డేమాన్ లోని ఉద్దాల మండపాన్ని ఎస్పీ పరిశీలించారు.జాతర మైదానంలోని ఏర్పాట్లను, స్వామివారి కోనేరును పరిశీలించారు.ఈ బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఉంటుందని ఆమె తెలిపారు.స్వామి వారి ఆభరణాలు తీసుకొచ్చే రాజా రాంభూపాల్ స్వగృహాన్ని పరిశీలించారు.ప్రశాంతంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు పోలీసు బృందాలకు ప్రత్యేక సూచనలను చేయనున్నట్లు ఆమె తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పి వెంకటేశ్వర్లు, భూత్పూర్ సీఐ రామకృష్ణ, ఎస్ బి సి ఐ తోపాటు పాలకమండలి సభ్యులు గోవర్ధన్ రెడ్డి, భాస్కరాచారి ఉన్నారు.

## ద్విచక్ర వాహనాలు డీ ఒకరు మృతి :మరొకరికి తీవ్ర గాయలు

**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని గుండుమల్ గ్రామ చెరువు కట్టపై ప్రమదవశత్తు డీ కొట్టుకోవడంతో గుండ్ మల్ గ్రామానికి చెందిన కస్తూరి కృష్ణా అక్కడిక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు అదేవిదంగా దొరేపల్లి గ్రామానికి చెందిన మోహన్ అనే వ్యక్తికి తీవ్రగాయాలైన ట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## గవర్నర్‌తో వివిధ యూనివర్సిటీల ఉపాకులపతుల భేటీ



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్రం లోని 9 యూనివర్సిటీలకు ఉపకులపతులను నియమించింది. బుధవారం హైదరాబాదులో రాజ్‌భవన్ లో కులపతి జిష్ణుదేవ్ వర్మ తో వివిధ యూనివర్సిటీల ఉపకులపతులు భేటీ అయ్యారు. ఈ సమావేశానికి పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జివన్ శ్రీనివాస్ హాజరై గవర్నర్ కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ నూతనంగా నియమించబడ్డ ఉపకులపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, గత ప్రభుత్వం లో పని చేసిన వీసీ లకు, ఈ ప్రభుత్వం లో నియమించిన వీసీ లకు పని చేసే విధానం లో తేడా చూపాలని, నాణ్యమైన విద్య ను అందించాలని, వీసీ లు ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ యూనివర్సిటీ లను ప్రగతి పథనా నిలపాలని,త్వరలో అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో మరోసారి భేటీ అవుతానని అన్నారు.

## ఎస్ఐ బాలరాజ్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు




**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి నూతన ఎస్ఐగా వచ్చిన బాల్ రాజ్ ను స్థానిక బిఆర్ఎస్ నాయకులు పూల మాలలు, శాలువతో సన్మానించారు.బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఐని కలిసిన వారు పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు తదితర అంశాలపై వివరించారు.కోస్గి పట్టణంలో ఆదివారం సంత రోజు కావడంతో శివాజీ చౌరస్తా నుండి సయ్యద్ ఫడ్ దర్గ వరకు రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా ఉన్నందున ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. సంతరోజు పట్టణంలో నుండి కాకుండా వివేకానంద చౌరస్తా నుండి బహార్ పెట్ మీదుగా ట్రాఫిక్ మళ్లించాలని బిఆర్ఎస్ నాయకులు ఎస్ ఐ ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్యాసం రామకృష్ణ, కౌన్సిలర్ జనార్దన్ రెడ్డి, టి వెంకట్ నర్సింలు, కోనేరు సాయప్ప, నవీన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## గెస్టు లెక్చరర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదానందం గౌడుకు సన్మానం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అతిథి ఆధ్యాపకుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన అయిల్ సదానందం గౌడు ను బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ శాలువతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ ఉద్యమ నేత, అధ్యాపకుల హక్కుల కోసం నిరంతరం పాటుపడే సదానందం గౌడు ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ మహిళా నేత రేష్మా బేగం, అస్మబేగం, రాంపర్వతాలు, చెన్నకేశవులు,ఎల్లికట్ట మాజీ సర్పంచ్ రాకేష్ , దస్తగిరి తదితరులు ఉన్నారు.

## ఎక్లాస్‌పూర్‌లో చిరుత సంచారం

**నారాయణపేట ప్రతి నిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట మండలంలోని ఏక్లాస్ పూర్ గ్రామంలో చిరుత పులితిమ్మప్ప గుట్ట వెనకాల నిర్మించిన ఈ కో పార్క్ ద్వారముపై చిరుత పులిసంచారిస్తున్నట్లు స్థానిక లు తెలిపారు సిమెంట్ తో నిర్మించిన చిరుత పులినీ గమనిస్తూ ఉంటే ఒక నల్లటి కలర్లో ఇంకో చిరుత పులి పైకి ఎక్కుతూన్నట్లు ఫారెస్ట్ ఆఫీసర్ తెలియజేశారు. అనునిత్యం అలా సంచరిస్తూ ఉంటుందని కూడా కొందరు వివరించారు. అక్కడున్న సిసి వైర్లు కట్ అవడంతో, అట్టి వైర్లు ఎవరు కట్ చేశారని అనుమానం వచ్చిన ఫారెస్ట్ ఆఫీసర్లు చెక్ చేయగా చిరుత సంచారం కనిపించింది అట్టి వైర్లను ఆ చిరుతపులి నోటితో కొరికి వేసిందని తెలుసుకున్నారు.

## గోపాలపేట ఎస్సైగా నరేష్ కుమార్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట ఎస్సైగా నరేష్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు ఈయన వనపర్తి వీఆర్ నుంచి బదిలీపై గోపాల్ పేట పోలీస్ స్టేషన్ కు వచ్చారు ఇక్కడ పనిచేసిన ఎస్సై హరిప్రసాద్ వనపర్తి టౌన్ ఎస్సైగా బదిలీపై వెళ్లారు.

## భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** భూసేకరణ కార్యాలయ అధికారులు,నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలో భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులపై ఆయా శాఖల అధికారులతో ఆమె సమీక్ష జరిపారు. రాజీవ్ ఎత్తిపోతల పథకం -1 కింద 82.35 ఎకరాల భూసేకరణకు సంబంధించిన కోర్టులో డిపాజిట్ చేసిన నష్టపరిహారం డబ్బులు రైతులకు అందాయా ? లేదా ? అని అడిగి తెలుసుకున్నారు. అలాగే 57.44 ఎకరాల పెండింగ్‌లో ఉన్న భూసేకరణను వేగిరం చేయాలన్నారు. నష్ట పరిహారం చెల్లించిన భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పరిధిలోని 83.84 ఎకరాల భూసేకరణ గాను 49.80 ఎకరాల భూసేకరణ ఎంతవరకు వచ్చిందని కలెక్టర్ ప్రశ్నించారు. అవార్డు పూర్తయిందని, డబ్బు కోర్టులో డిపాజిట్ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. భూసేకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 31న మళ్ళీ భూ సేకరణ అంశంపై సమావేశం నిర్వహించాలని, ఆ సమావేశానికి భూ సేకరణ కార్యాలయ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు భూసేకరణకు సంబంధించిన సమగ్ర వివరాలు, పూర్తిస్థాయి ఫైల్స్ తో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, మహబూబ్ నగర్ నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ బీవీ రమణారెడ్డి, ఎస్. ఈ.లు చక్రధరం, సత్య శీలా రెడ్డి,నారాయణ పేట, మక్తల్ ఈ.ఈ. సంజీవప్రసాద్, ప్రతాప్ సింగ్, ఎస్.డి.సి. కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణం సందర్భంగా వనపర్తిలో మెగా రక్తదాన శిబిరం

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరంలో జిల్లాలోని పోలీసు అధికారులు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, కొత్తకోట ఎస్సై, మంజునాథ్ రెడ్డి, పెద్దమందడి ఎస్సై, యుగంధర్ రెడ్డి, ఆత్మకూరు ఎస్సై,నరేందర్. అమరచింత ఎస్సై, సురేష్, చిన్నంబావి ఎస్సై, రమేష్, జిల్లా ఎస్పీ. పిఆర్ ఓ, రాజా గౌడ్, పోలీస్ అధికారులు, సిబ్బంది, యువకులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని స్వచ్ఛందంగా 123 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజం కోసం,దేశం కోసం,రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. ప్రతీ ఒక్కరూ పోలీసు అమరవీరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. వారి త్యాగ ఫలితమే మనమంతా ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నామని అన్నారు. పేదప్రజలు,బాధితులకు సత్వర న్యాయం అందించడం,ధర్మం పక్షాన నిలిచి మెరుగైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేసినప్పుడే వారి త్యాగానికి మనమందించే ఘనమైన నివాళి అని తెలిపారు. అమ్మ జన్మనిస్తే రక్తదానం పునర్జన్మ నిస్తుందని అన్నారు. ఒక్క రక్తదానంతోనే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేయడం సాధ్య మవుతుందన్నారు. థలసేమియా,క్యాన్సర్, హిమోఫీలియా,రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి,ఇతరత్రా జబ్బులతో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని,రక్తదానం చేసి అటువంటి వారి ప్రాణాలను కాపాడటం ద్వారా మనకు కూడా మంచి చేకూరుతుందని అన్నారు. రక్తదానం మహాదానమని,రక్తదానంపై అపోహలు వద్దని ఎస్పీ అన్నారు. ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడానికి ఈ శిబిరాల ద్వారా సేకరించిన రక్తం ఉపయోగపడుతుందని తెలియజేసారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి ప్రతీ 5 నెలలకొకసారి రక్తదానం చేయడం ద్వారా శరీరం మరింత ఉత్సాహవంతంగా మారుతుందని అన్నారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేసిన రక్త దాతలకు ఎస్పీ ప్రశంసా పత్రం, పండ్లు పంపిణీ చేశారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా 123 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, సేకరించి రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకుకు అందజేయడం జరిగింది. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన అధికారులకు,సిబ్బందికి, యువకులకు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులకు, విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజా సంఘాల నాయకులకు వనపర్తి జిల్లా,పరిసర ప్రాంతాల ప్రజలకు ఎస్పీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు ఎస్పీ, రాందాస్ తేజవత్, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ, ఎం,క్రిష్ణ , ఆత్మకూరు సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్ ,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి, కృష్ణ సాగర్, వైస్ చైర్మన్, సయ్యద్ కలాం పాషా, రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు,గోనూరు యాదగిరి, అహ్మద్,శ్యామ్, ప్రభుత్వ ఆసుపత్రి టెక్నికల్ సిబ్బంది,లక్ష్మీపతి, రమేష్, మహమూద్, సంతోష్, లక్ష్మి, రెడ్ క్రాస్ సిబ్బంది, విద్యార్థులు, మహిళలు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, పత్రికా మీడియా మిత్రులు జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ అందక రోడ్డు ఎక్కిన విద్యార్థులు

### - బకాయిలు చెల్లించక పేద విద్యార్థులు చదువులకు దూరం ఏఐఎస్ఎఫ్




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం కళాశాలల విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలు చెల్లించకపోవడంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల విద్యార్థులు కళాశాల చదువులకు దూరం అవుతున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, జిల్లా అధ్యక్షుడు నరేష్ విమర్శించారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టర్ కార్యాలయం వద్ద కళాశాల విద్యార్థులతో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ముందుగా వనపర్తి కొత్త బస్టాండ్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలు రూ. 7600 కోట్లు వెంటనే చెల్లించాలని నినాదాలు చేశారు. కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగిన ధర్నా సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, జిల్లా అధ్యక్షుడు నరేష్, ఏఐటీయూసీ నేతలు శ్రీరామ్, గోపాలకృష్ణ మాట్లాడారు. పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల పైన ఆధారపడుతున్నారన్నారు. గత ఐదేళ్లుగా బకాయిలు విడుదల చేయక పోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. పాసైన విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వటం లేదన్నారు. ఇటీవల 1560 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం చెప్పిన ఇంతవరకు పైసా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ పద్ధతినే ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తుందని ఇది సరికాదన్నారు. వెంటనే బకాయిలు చెల్లించకుంటే విద్యార్థులకు సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ ఆఫీసులో ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థి నాయకులు అరవింద్, భాను ప్రకాష్, చరణ్, గణేష్, జస్వంత్, బన్నీ, శివ యాదవ్, శివ ,భాను తదితరులు పాల్గొన్నారు.

తేది: 23-10-2024

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అగు జి.శ్రీనివాసులు తండ్రి జి.తిరుమలయ్య, వయస్సు 39 సం॥లు, నివాసము ఇంటి నెం.23-124, హరిజన వాడ, అంబేద్కర్ నగర్, కల్వకుర్తి మండలము, నాగర్‌కర్నూల్ జిల్లా గారు చందమళ్ళ స్వామి తండ్రి చిన్న చెన్నయ్య, వయస్సు 62 సం॥లు, వృత్తి వ్యవసాయము, నివాసము ఇంటి నెం. సి-96, సంజాపూర్ గ్రామము, కల్వకుర్తి మండలము, నాగర్‌కర్నూల్ జిల్లా, ప్లాటు నెం.11 , సర్వే నెం.743/ఆ, 743, విస్తీర్ణము 197 చ.గజాలు ఇతని దగ్గర నా క్లయింట్ పైన తెల్పబడిన సర్వే నెంబర్లలో నాక్లయింట్ ఇట్టి ప్లాటు డాక్యుమెంట్ నెం.778/2021 తేది: 21-01-2021 నాడు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. కాని గత 10 రోజుల క్రింద అనగా కల్వకుర్తిలో గల జిరాక్స్ సెంటర్‌లో ఇట్టి ఓరిజినల్ డాక్యుమెంట్ పోయినది. ఇట్టి ఓరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల పైన తెల్పబడిన నా క్లయింట్‌కు గాని లేదా నాకు గాని తెచ్చి ఇవ్వగలరని ఇట్టి బహిరంగ ప్రకటన ఇవ్వడం అయినది.

ఇట్లు,
**K.V.RAMANA** B.Com., LLB.,
Advocate / Notary H.No.5-97,
Kotla Complex RTC Busstand
Backside, Subhashnagar, Kalwakurthy
Cell: 9440867582, 9177231300

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ఆదేశాల మేరకు ,ఈ నెల 19న నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి జూనియర్స్ బాలికల ఖో ఖో క్రీడల్లో మండల పరిధిలోని ,కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు శశిరేఖ, శివాని పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ,క్రీడా మెలకువలను ప్రదర్శించి 43వ రాష్ట్రస్థాయి జూనియర్స్ బాలికల ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల జిహెచ్ఎం బి .వెంకటయ్య గౌడ్, ఎన్ఐఎస్ఖోఖో కోచ్, పిడి, బి. రూప బుధవారము విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రస్థాయి జూనియర్స్ బాలికల ఖో ఖో పోటీలకు ఎంపికైన కర్ని విద్యార్థినులు ఈనెల 28 నుండి 30 వరకు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరుగు 43వ రాష్ట్రస్థాయి జూనియర్స్ బాలికల ఖో ఖో పోటీలలో పాల్గొంటారని పిడి బి.రూప తెలిపారు. రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన శశిరేఖను, శివానిని ,అందుకు కృషిచేసిన పిడి,బి .రూపను పాఠశాల జిహెచ్ఎం బి .వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు , గ్రామ ప్రజలు.అభినందించారు.

## రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయ కాంతరావు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా స్థాయి సైకిలింగ్ పోటీలు ఈ నెల 20న కొత్త గార్లపల్లి రోడ్డులో నిర్వహించిన పది కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో మండల పరిధిలోని,మాధ్వార్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ పని చేసే బి. నర్సిములు మహదేవమ్మ కూతురు మేఘన 14 సంవత్సరాలలోపు బాలికల సైక్లింగ్ పోటీలలో మా కూతురు మేఘన పాల్గొని క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికై, మక్తల్ యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ద్వారా మెడల్ అందుకున్నదని, మేఘన తండ్రి నర్సిములు ఆనందాన్ని వ్యక్తపరుస్తూ విలేకరులకు తెలిపారు. రాష్ట్రస్తాయి సైకిలింగ్ పోటీలకు ఎంపికైన మేఘన నవంబర్ 4 నుండి 6 వరకు జనగామ జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటుందని తండ్రి నర్సింహులు తెలిపారు.మేఘన ప్రస్తుతము మక్తల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నదని తండ్రి నర్సిములు తెలిపారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన మేఘనను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా సైకిలింగ్ అధ్యక్ష కార్యదర్శులు తాన్ సింగ్ రాజ్ పురోహిత్, బి.గోపాలం ,పాఠశాల హెచ్ యం , పిడి రాజేశ్వరి ,గ్రామ ప్రజలు అభినందించారు.

## చలో తిరుపతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : శివానంద స్వామి




**నారాయణపేట మేజర్ న్యూస్:** పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి క్షేత్రము యొక్క పవిత్రతను కాపాడటానికి పలు రాష్ట్రాలలో ఉన్న పూజ్య స్వామీజీలు, ధర్మ బంధువుల సమక్షంలో తిరుపతి పట్టణం తిరుచానూరు శిల్పారామం నందు ఆంధ్రప్రదేశ్ సాదు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ జాతీయ హిందూ ధార్మిక సదస్సును 27వ తేదీన తిరుమల మాడవీధులలో కోటి గోవింద నామార్చన నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమంలో తెలుగు ఉభయ రాష్ట్రాలలో ఉన్న స్వామీజీలు ధర్మ బంధువులు అందరూ పాల్గొని జాతీయ హిందూ ధార్మిక సదస్సును విజయవంతం చేయాలని శ్రీగిరి పీఠం శివానంద స్వామి కోరటం జరిగింది.

# మెడికల్ కళాశాల వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** జిల్లా మెడికల్ కళాశాలకు సంబంధించిన విద్యార్థుల కోసం అన్ని వసతి సౌకర్యాలతో వసతి గృహాన్ని సిద్ధం చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. నారాయణపేట పట్టణంలోని బృందావన్ కాలనీలో గల గొల్ల బాలప్పకు చెందిన బహుళ అంతస్తులో మెడికల్ కళాశాల విద్యార్థుల కోసం నూతనంగా నిర్మించిన వసతి గృహాన్ని బుధవారం కలెక్టర్ పరిశీలించారు. విశాలమైన ఒక్కో గదిలో ముగ్గురు విద్యార్థులు ఉండేలా కల్పించిన వసతులను ఆమె పరిశీలించారు. మూడు అంతస్తుల వసతి గృహ భవనాన్ని, వసతులను చూసిన కలెక్టర్ లిఫ్ట్ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. అలాగే వసతి గృహ%శీ%లోని గదులలో సెల్ చార్జింగ్ సాకెట్లు, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. స్వచ్ఛమైన తాగునీరు ఉండాలని, వసతి గృహం చుట్టూ కట్టుదిట్టమైన ప్రహరిని ఏర్పాటు చేయాలన్నారు. ఇంకా మిగిలిపోయిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించాలన్నారు. వసతి గృహం ఆవరణలో యోగా, జిమ్ ఏర్పాటు కోసం సీసీ స్లాబ్ వేయించాలని ఆదేశించారు. వసతి గృహంలో జరుగుతున్న లిఫ్ట్ నిర్మాణం, ప్లంబింగ్, ఎలక్ట్రిసిటీ, ఫైర్ సేఫ్టీ తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు పరిశీలించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, అపార్ట్ మెంట్ యజమాని, కాంట్రాక్టర్ గొల్ల రవి పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన ఆటో డ్రైవర్ కూతురు లయశ్రీ

### - కూతురుని మెడికల్ కళాశాలలో చేర్పించడానికి ఆటో అమ్మకానికి పెట్టిన తండ్రి



**లింగాల, మేజర్ న్యూస్:** చదువుకు పేదరికం అడ్డు ఆటంకం కాదని చదవాలని ఆకాంక్ష బలంగా ఉన్నప్పుడు అవరోధాలను ఎదురొడ్డి నీట్ లో మంచి ర్యాంకుతో ఎంబిబిఎస్ సీటు సాధించి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది ఆటో డ్రైవర్ కూతురు గిరిజన విద్యార్థిని లయశ్రీ. కూతురికి మెడికల్ సీట్ వచ్చిందనే ఆనందం ఒకవైపు అయితే ఫీజు ఇతరత్రా ఖర్చులకు సుమారు రెండు లక్షల వరకు డబ్బులు సమకూర్చలేక తనకు జీవనాధారమైన ఆటోను అమ్మకానికి పెట్టిన మెడికల్ సీట్ సాధించిన లయశ్రీ తండ్రి పాత్లావత్ కృష్ణ నాయక్. వివరాలలోకి వెళితే మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాలకు చెందిన లంబాడి పాత్లావత్ కృష్ణ నాయక్, రాజేశ్వరి బాయి దంపతుల కూతురైన లయశ్రీ 5 నుంచి 10 వ తరగతుల వరకు కల్వకుర్తి గురుకుల పాఠశాలలో చదువుకుంది. ఇంటర్మీడియట్ కల్వకుర్తి గురుకుల కళాశాలలో పూర్తిచేసిన లయశ్రీ రంగారెడ్డి జిల్లా లోని హయత్ నగర్ గురుకుల కళాశాలలో నీట్ కోచింగ్ తీసుకుని తన ప్రతిభను చాటుకుంది. నీట్ లో మంచిర్యాంకు సాధించి రంగారెడ్డి జిల్లాలోని నోవా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. హైదరాబాదులో ఆటో నడుపుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న కృష్ణ నాయక్ తన కూతురికి ఎంబిబిఎస్ సీటు వచ్చిందని ఆనందం కాస్త ప్రవేశ రుసుము, ఇతరత్రా ఖర్చులకు గాను సుమారు రెండు లక్షల రూపాయలు అవసరం ఉండి తన ఆటోను అమ్మకానికి సిద్ధమయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టిన తన కూతురు అహర్నిశలు కష్టపడి చదువులో రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాలలో చేర్పించడానికి డబ్బులు సమకూర్చలేక ఇబ్బందులు పడుతున్నానని చివరికి ఆటో అమ్మకానికి పెట్టడం జరిగిందన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం నుంచి లయశ్రీ ఎంబిబిఎస్ సాధించిన కాలేజీ ప్రవేశానికి డబ్బులు కట్టలేక ఇబ్బంది పడుతున్నాన్నారు. దాతలు ఆదుకొని గిరిజన బాలిక వైద్య విద్యను అభ్యసించడానికి సహకరించాలని ఆయన కోరారు.

# జర్నలిస్టుల సమస్యల సాధన కోసం పోరాడేది టియుడబ్ల్యూజే ఒక్కటే



**మాగనూరు మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల సమస్య కోసం నిరంతరం పోరాడేది టీయూడబ్ల్యూజే ఒకటేనని నారాయణపేట జిల్లా కన్వీనర్ నారాయణరెడ్డి, డిజిటల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘుగణప్ప అన్నారు. బుధవారం మాగనూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై వారు మాట్లాడారు ఈ సంఘం ఏ పార్టీకి ఏ ప్రభుత్వానికి అనుకూలం కాదన్నారు కేవలం పాత్రికేయుల హక్కుల కోసమే పోరాటం చేస్తుందన్నారు. జర్నలిస్టులకు కోరికలు గొంతెమ్మ కోరికలు కాదని ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాలు, జర్నలిస్టుల ఆరోగ్య కార్డులు ,జర్నలిస్టులు పిల్లలు ప్రైవేట్ , కార్పొరేట్ , విద్యా విషయంలో ప్రత్యేక జీవోను చేయాలన్నదే టీయూడబ్ల్యూజే లక్ష్యమన్నారు. ఈనెల 27న నారాయణపేట జిల్లా కేంద్రంలో టియుడబ్ల్యూజే జిల్లా ప్రతమ మహాసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణమ్మ ,నారాయణపేట ,మక్తల్ ,ఎమ్మెల్యేలు పర్ణిక రెడ్డి, డాక్టర్ వాకిటి శ్రీహరి, టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహాత్ అలీ ,కార్యదర్శి మధు గౌడ్ ,తదితరులు హాజరవుతున్నట్లు వారి తెలిపారు. ఈ సమావేశాన్ని జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాగనూరు మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆంజనేయులు, కృష్ణ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంతోష్ కుమార్, కథలప్ప ,రాజు,శ్రీనివాసులు, నర్సింలు, జీవన్, జగన్నాథ్, మధుసూదన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జువాలజికల్ సైన్స్ ఎక్స్పో సందర్శన

### - సివిల్ సర్వీస్ ఫౌండేషన్ కోర్సు క్లాసులు ప్రారంభించిన జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి యాదగిరి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో సివిల్ సర్వీస్ ఫౌండేషన్ కోర్సు క్లాసుల ప్రారంభానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు ప్రొఫెసర్. జి.యాదగిరి బుధవారం క్లాసులను ప్రారంభించారు. ప్రో యాదగిరి మాట్లాడుతూ, మహబూబ్నగర్ జిల్లా అంటే వెనుకబడిన జిల్లా అంటారు కానీ విద్యాపరంగా మాత్రం ఏ పోటీ పరీక్షలు చూసినా కానీ మహిళ విద్యార్థినులే అగ్రస్థానంలో ఉంటున్నారు. మీరు కూడా ఎన్టీఆర్ కళాశాలలో నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్ క్లాసులకు విధిగా హాజరయ్యి ఐఏఎస్ సెలెక్ట్ కావాలని ఈ కళాశాలలో సివిల్ సర్వీస్ ఫౌండేషన్ కోర్సు ప్రారంభం కావడం మీరంతా గర్వంగా భావించాలని తెలిపారు. అనంతరం జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జువాలజికల్ సైన్స్ ఎక్స్పోను సైన్స్ విద్యార్థులు మానవుని శరీర నిర్మాణ అవయవాలను వర్కింగ్ మోడల్స్ రూపంలో విద్యార్థుల ప్రదర్శన తీరు ఎంతగానో ఆకట్టుకుంది. అంటూ ఇలాంటి మోడల్స్ ద్వారా విద్యార్థుల్లో నూతన విషయాల పట్ల ఆసక్తి పెరగడంతో పాటు వారి నైపుణ్య అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. వృక్షశాస్త్ర ఆధ్వర్యంలో ఫిస్ట్ ఫుల్ ఆఫ్ రైస్ అను నినాదంతో రైస్ డొనేషన్ ప్రోగ్రాం ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు ప్రొఫెసర్ డాక్టర్ జి యాదగిరి విచ్చేసి బ్రోచర్ ను విడుదల చేశారు. ప్రో మాట్లాడుతూ, ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమం వల్ల సమాజంలోని బీద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, విద్యార్థులు అందరూ దీన్ని స్ఫూర్తిగా తీసుకొని ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. స్వప్న. బిసి స్టడీ సర్కిల్, మహబూబ్నగర్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ కు విద్యార్థులు పోటీ పడతారు కానీ మధ్యలోనే వదిలేస్తారు. అలాకాకుండా కష్టపడి చదివితేనే దేన్నైనా సాధించగలం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్. ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహన్, డాక్టర్. ఎం. ప్రవీణ్ కుమార్, డాక్టర్ శ్రీదేవి, అనిత పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



**కృష్ణ మేజర్ న్యూస్:** మండలంలోని ముడుమాల్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు అరవింద్, తరుణ్ రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి నిజాముద్దీన్ తెలిపారు. ఆనంతరం విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో పాఠశాల బృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలో నవంబర్ 4 నుంచి 6 తేదీలో జరిగే రాష్ట్రస్థాయి సైక్లింగ్ క్రీడల్లో ఈ విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్, పిఈటి మీనా కుమారి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మనిషి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్క కుటుంబం అయోడీన్ ఊప్పుని వాడాలి

### - మండల వైద్య అధికారి డాక్టర్.శివకాంత్




**మిడ్జిల్ మేజర్ న్యూస్** :మిడ్జిల్ మండల కేంద్రంలో పల్లే దవాఖాన %-% మిడ్జిల్ వద్ద అవగహన కార్యక్రమము నిర్వహించారు. ఉప్పు ఎక్కువగా ఉపయోగించ వద్దని ఇంట్లో అయోడిన్ ఉన్న ఉప్పు నీ ,వాడాలని మండల ప్రాథమిక, సబ్ సెంటర్లవద్ద ఉప్పు నిర్ధారణ పరీక్షలు చేయడానికి అవసరమైన కీట్ లు ఉన్నాయని తెలిపారు. అయోడిన్ ఉప్పు వాడటం ద్వారా శక్తి, మేధస్సు పెరుగుతాయి..ఆరోగ్యంగా ఉంటారని. తెలిపారు. హెల్త్ సూపర్ వైజర్. ప్రసాద్, జంగయ్య, గీత, ఆశ వర్కర్లు, గర్బిణి స్త్రీలు, మహిళలు పాల్గొన్నారు.

## 29న గణిత -శాస్త్రం ఆధ్వర్యంలో వర్క్ షాప్ : ఛైర్మన్ డా చంద్రకిరణ్



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో గణిత శాస్త్ర విభాగం అద్వర్యంలో ఈనెల 29న గణిత శాస్త్రంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగంపై వర్క్ షాప్ నిర్వహిస్తామని చైర్మన్ డాక్టర్ చంద్ర కిరణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో, బ్రోచర్ ఆవిష్కరించి, 26న గణిత శాస్త్రంలో నూతన పోకడల అంశంపై వ్యాసరచన ఉపన్యాసం ఇచ్చి పోటీలను నిర్వహిస్తున్నామని, పియు పరిధిలో ఉన్న అనుబంధ కాలేజీ విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. క్రమంలో కన్వీనర్ డాక్టర్ మధు కో కన్వీనర్ విభాగాధిపతి డాక్టర్ రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్స్ నాగరాజు సురేష్ పి ఆర్ ఓ డాక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

## అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ యజమాని పై కేసు నమోదు



**వంగూరు మేజర్ న్యూస్ :** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ పి మహేందర్ తెలిపారు. పూర్తి వివరాల ప్రకారం బుధవారం ఉదయం కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన టీఎస్ 31 టి 3021 నెంబర్ గల ట్రాక్టర్ లో దుందుభి వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ సంతోష్ ట్రాక్టర్ యజమాని మర్రిబాయి శివకుమార్ ల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు. జిల్లా ఎస్పీ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణాకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### సూర్య కథనానికి స్పందన....

# సంజాపూర్‌లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్

**- యంత్రాల సాయంతో చేపట్టిన పారిశుద్ధ్య నివారణ పనులు - సిసి రోడ్లు, డ్రైనేజీల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా**

**- మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం**







**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** చైర్మన్ గారు సంజాపూర్‌ను పట్టించుకోండి అనే కథనం బుధవారం సూర్య దినపత్రికలో ప్రచురణ కావడంతో స్పందించిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఉదయం సంజాపూర్ లో పర్యటించారు. కాలనీలలో నెలకొన్న సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు, యంత్రాల సాయంతో పారిశుద్ధ్య నివారణ పనులను చేపట్టారు, ఇండ్ల మధ్యలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించారు, ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిల్వ ఉన్న మురుగు నీటిని యంత్రాల సాయంతో తొలగించారు, ఊరు బయటకు మురుగు నీరు వెళ్లేటట్టు దారి ఏర్పాటు చేశారు, మురుగు నీరు నిల్వకుండా సీసీ రోడ్డును తొలగించి పైప్ లైన్ ద్వారా త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు, సంజాపూర్ లోని ఆయా కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీల సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు, పారిశుద్ధ్య నివారణ పనులు ఎప్పటికప్పుడు చేయాలని ఎన్విరాల్ మెంట్ ఇంజనీర్ శివకు సూచించారు, దోమల నివారణకు ఫాగింగ్ చేస్తామన్నారు, సంజాపూర్ లోని సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కారం కోసం కృషి చేస్తానని చైర్మన్ ప్రజలను కోరారు, పారిశుద్ధ్య సమస్య పరిష్కారం కావడంతో సంజాపూర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సూర్య దినపత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీఏ రిజర్వేషన్‌తోనే ముదిరాజ్‌లకు బంగారు భవిత

### - అవసరమనుకుంటే ఆమరణ దీక్షకైనా సిద్ధం.. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

### - సంగంబండ డ్యామ్‌లో కలపాలని కోరిన మక్తల్ ముదిరాజ్ సంఘ నేతలు



**మక్తల్ మేజర్‌న్యూస్:** బీసీఏ రిజర్వేషన్ తోనే ముదిరాజ్ లకు బంగారు భవిష్యత్ ఉంటుందని, బీసీ డీ నుంచి బీసీ ఏ రిజర్వేషన్ కు ముదిరాజ్ లను మార్చడమే తన లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. తనకు మంత్రి పదవి కన్నా ముదిరాజ్ లను బీసీ ఏ లోకి మార్చడమే అత్యంత ప్రాధాన్యత అని సీఎం రేవంత్ కు సైతం చెప్పానని తెలిపారు. బుధవారం మక్తల్ మత్స్య సంఘం అధ్యక్షుడు కోళ్ల వెంకటేష్ నేతృత్వంలో ముదిరాజ్ సభ్యులు వందల సంఖ్యలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి సంగంబండ డ్యామ్ లో మక్తల్ వాసులకు చోటు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. అంతకుముందు ఎమ్మెల్యేను శాలువా, గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంగంబండ డ్యామ్ లో మక్తల్ వాసులకు చోటు కల్పించే అంశంపై డ్యామ్ సంఘ అధ్యక్షుడు, డైరక్టర్లతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. అయితే ముదిరాజ్ లకు బీసీ ఏ రిజర్వేషన్ అత్యంత కీలకమని, భవిష్యత్ తరాలు బాగుపడాలంటే బీసీ ఏ రిజర్వేషన్ ఉండాలని అన్నారు. తాజాగా అతి కొద్ది తేడాతో ముదిరాజ్ విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు కోల్పోయారని, బీసీ ఏ రిజర్వేషన్ ఉంటే చాలా మంది ముదిరాజ్‌లు ఎంబీబీఎస్ సీట్లు దక్కించుకునేవారని అన్నారు. గతంలో సైతం బీసీ ఏ రిజర్వేషన్ కోసం జరిగిన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న సంగతి గుర్తు చేశారు. మత్స్య శాఖ ప్రస్తుతం సీఎం రేవంత్ వద్దే ఉందని, త్వరలోనే పెద్ద ఎత్తున మక్తల్ నుంచి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మక్తల్ మండలంలోనే దాదాపు రెండున్నర టీఎంసీలు, భూత్పూర్ రిజర్వాయర్‌లో మరో టీఎంసీ దాదాపు నాలుగు టీఎంసీలు అందుబాటులో ఉన్నాయని , వాటిని పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకునేందుకు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో మక్తల్ మత్స్య సంఘ అధ్యక్షుడు కోళ్ల వెంకటేశ్, చందాపురం చంద్రశేఖర్, వాకిటి అంజయ్య, మామిళ్ల కిష్టప్ప, తిరుపతి నర్సిములు, వల్లంపల్లి లక్ష్మణ్, వాకిటి శ్యామ్, కట్టా వెంకటేష్, కున్ని నగేందర్, బుజ్జప్ప, కాకులారం అశోక్, రేణుకా నర్సింహ, వాకిటి హన్మంతు, అంజి, మామిళ్ల పృథ్వీరాజ్, వి.శివశంకర్, వాకిటి రమేష్, కోళ్ల రత్న, ఈసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మత్స్య సంపద పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

### - మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిలింగం ముదిరాజ్



**నవాబుపేట మేజర్ న్యూస్:** మండల పరిధిలో పలు గ్రామాలలో నీలి విప్లవంతో కళకళలాడుతున్నాయి.గత కొన్ని రోజులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలో నిన్న బుధవారం మండల పరిధిలోని పోమాల్,లింగంపల్లి,లోకిరేవు,వివిధ గ్రామాలలో ఉచిత చేప పిల్లలను చెరువులలో పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. నవాబుపేట్ మండల బాలాజీ మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్ గాఎన్నికైన హరలింగం ముదిరాజ్ పోమాల్ గ్రామంలో ఉచిత చేప పిల్లలను చెరువులలో వదిలే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా నవాబుపేట్ బాలాజీ మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్‌గా నన్ను ఆశీర్వదించి నియమించిన జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి,నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,డిసిసి జిల్లా మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్యకు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు,మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు పేరుపేరునా అందరికీ ధన్యవాదాలని,మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల అందరి సహాయ సహకారాలతో నా బాధ్యతను నిర్వహిస్తానని అన్నారు,ఈ సంవత్సరం వర్షాలు బాగా కురవడం వలన మండలంలోని అన్ని గ్రామాలలోని చెరువులు నిండుకుండల్ల జలకళను సంతరించుకు న్నందున, ముదిరాజ్ మత్స్యకారులకు కుటుంబాలలో సిరుల పంట కురవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రథమ ప్రాధాన్యతగా చెరువులను,కుంటలను మరమ్మత్తులు చేయించి మత్స్య సంపదను పెంచే దిశగా చర్యలు తీసుకొని రైతులకు, మత్స్యకారులకు అండగా నిలబడిందని,నవాబుపేట్ మండలంలోని 18 పెద్ద మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు, ఉన్నాయని మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో చెరువులు ఉన్నాయని.ప్రభుత్వం సహాయ సహకారాలతో అన్ని గ్రామాలలో ఈరోజుతో ఉచిత చేపలను వదలడం పూర్తయిందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండల్, రమేష్ గౌడ్, గురుకుంట రాజశేఖర్, పోమాల్ మాజీ సర్పంచ్ కృష్ణయ్య, పోమాల్ ముదిరాజ్ సంఘ అధ్యక్షులు గుట్టమీద నరసింహులు, పోమాల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండుటి నరేష్, ఉపాధ్యక్షులు కుక్కింద రాములు,ప్రధాన కార్యదర్శి యాదయ్య, డైరెక్టర్లు గోడుగు శ్రీశైలం,చింతకింది రాములు, గ్రామ పెద్దలు కావలి ఎల్లప్ప కొండుటి బుచ్చయ్య, కావలి ఆంజనేయులు,మందుల శ్రీశైలం దిర్శనం శేఖర్,కుక్కింద శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కమిషన్ సభ్యుడిగా కేవీయన్ రెడ్డి నియామకంపై హర్షం

## -సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్



**చారకొండ: మేజర్ న్యూస్ :** వంగూరు మండల మాజీ జడ్పిటిసి, జలసాధన సమితి ఉద్యమ నేత కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కేవీయన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కమిషన్ సభ్యునిగా నియమించడం హర్షనియమమని సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెవిఎన్ రెడ్డి ఈ ప్రాంతంలో 30 ఏళ్ల కింద జలసాధన సమితి ఏర్పాటు చేసి పల్లె పల్లె తిరిగి ప్రజలను చైతన్యం పరిచి ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు . తెలంగాణ సాధన కోసం ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని చెప్పారు. రైతు కష్టాలు తెలిసిన రైతుబిడ్డకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ కమిషన్ సభ్యుడిగా అవకాశం కల్పించడం గొప్ప విషయం అని అన్నారు. వ్యవసాయ కమిషన్ సభ్యుడిగా కెవిఎన్ రెడ్డిని నియమించిన సీఎం ఎనుముల రేవంత్ రెడ్డికి, నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి పనులకు నిధుల మంజూరు



**కోస్గి మేజర్ న్యూస్ :** కోస్గి పట్టణ మున్సిపల్ లోని 7వ వార్డు శ్రీరామ కాలనీకి టీయూఎఫ్ఐడిసి నిధులు మంజూరు అయినట్లు కౌన్సిలర్ తుడుం మంజుల శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా శ్రీరామ కాలనీకి శివాజీ చౌరస్తా నుండి బిజ్జరపు బావుల వరకు టియుఎఫ్ఐడిసి నిధులతో రోడ్, సైడ్ లైటింగ్‌ల కొరకు 42 లక్షలతో నిధులు మంజూర్ అయినట్లు తెలిపారు. అదే విధంగా కాలనీలో బ్యాట్మెంటన్ కోర్టు అసంపూర్తిగా ఉండటంతో దానిని పూర్తి చేయుటకు 50 లక్షలు మంజూరు అయినట్లు ఆమె తెలిపారు. వీలైనంత తొందరగా పనులు మొదలు అవుతాయని అన్నారు. అదే విధంగా అదనంగా కాలనీ అభివృద్ధి కొరకు మరో రెండు కోట్ల రూపాయలతో సిసి రోడ్లకు డ్రైనేజ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఇట్టి నిర్మాణ పనుకు నిధులు తొందర్లోనే మంజూరు అవుతాయని ఆమె తెలిపారు. అభివృద్ధి పనులకు సహకరించిన మున్సిపల్ చైర్పర్సన్, మరియు కౌన్సిలర్లకు, మున్సిపల్ అధికారులకు అందరికీ కృత్షతలు తెలుపుతునట్లు ఆమె తెలిపారు. మున్సిపల్ లోని మా వార్డును అభివృద్ధి పథంలో నిలుపుటకు మాకు సహకరిస్తున్న మా కాలనీ వాసులకు మరియు మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర



**జడ్చర్ల మేజర్ న్యూస్:** జడ్చర్ల కు చెందిన పలువురు అయ్యప్ప స్వాములు పాదయాత్ర గా శబరిమల కు బయలుదేరారు. జడ్చర్ల నుంచి అక్టోబర్ 15 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఈ పాదయాత్ర భక్తిశ్రద్ధలతో ప్రారంభించి 7 వ రోజు కర్నూలు జిల్లా డోన్ కు విజయవంతంగా చేరుకున్నట్లు తెలిపారు . ఈ పాదయాత్ర లో నాగరాజు గురు స్వామి, బాలు గురు స్వామి, బాల్ రాజ్ గురుస్వామి, అరవింద్ గురు స్వామి, బిఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు శ్రీనివాస్ యాదవ్ స్వామి , మురళి స్వామి, ఆంజనేయులు గిరమోని స్వామి, చరణ్ స్వామి, సత్యనారాయణ స్వామి, రవి కేడిఆర్ (అర్జున్) స్వామి,అంజి గురు స్వామి,చందు స్వామి మహేందర్ లు ఉన్నారు.

## కమలాకర్ గౌడ్ ను అభినందించిన ఎస్పీ రావుల గిరిధర్

## 24 సార్లు రక్తదానం చేసిన కమలాకర్ గౌడ్.



**అమరచింత, మేజర్ న్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వనపర్తి జిల్లా కేంద్రం పోలీస్ కార్యాలయంలో జరిగిన రక్తదాన శిబిరంలో అమరచింతకు చెందిన కమలాకర్ గౌడ్ రక్తదానం చేశారు. సామాజిక సేవలో పాలుపంచుకుంటూ కమలాకర్ గౌడ్ ఇప్పటివరకు 24 సార్లు రక్తదానం చేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన రక్తదాన శిబిరంలో కమలాకర్ గౌడ్ కు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అభినందించి ప్రశంసా పత్రం ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అమరచింత ఎస్సై బి. సురేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల సాధన కోసం పోరాడేది టియుడబ్ల్యూజే....

## - ఈ నేల 27న జరిగే జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేయాలి....



**నర్వ మేజర్ న్యూస్:** జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతరం పోరాడేది టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఒక్కటేనని టియుడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ నారాయణరెడ్డి, డిజిటల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘు గణప అన్నారు. బుధవారం నర్వ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడారు. ఈ సంఘం ఏ పార్టీకి, ఏ ప్రభుత్వానికి అనుకూలం కాదన్నారు. కేవలం పాత్రికేయుల హక్కుల కోసమే పోరాటం చేస్తుందన్నారు. జర్నలిస్టుల కోరికలు గొంతెమ్మ కోరికలు కాదని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాలు, జర్నలిస్టుల ఆరోగ్య కార్డులు,జర్నలిస్టు పిల్లలకు ప్రయివేటు, కార్పొరేట్ విద్య విషయంలో ప్రత్యేకజీవో విడుదల చేయించాలన్నదే టియుడబ్ల్యూజే (ఐజేయు) లక్ష్యమన్నారు. ఈ నేల 27వ తేదీన ఉదయం 10 గంటలకు నారాయణ పేట జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రథమ మహాసభను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికి ప్రెస్ ఆకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎంపి డి.కె అరుణమ్మ, నారాయణపేట,మక్తల్ ఎమ్మెల్యేలు డాక్టర్ పర్ణిక రెడ్డి, వాకిటి శ్రీహరి, టియుడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ, కార్యదర్శి మధు గౌడ్ హాజరుకానున్నారు. ఈ సమావేశాన్ని జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యల హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు నక్క శ్రీనివాస్, మధుకర్, నర్వ మండల జర్నలిస్టులు సుదర్శన్ గౌడ్. ఆంజనేయులు. పాండు. శంకర్. రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి చెంచు జీవితాల్లో వెలుగు కోసం నైస్ చేయూత

## - చెంచు కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

## - నైస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పూర్ణచందర్ రావు



**లింగాల, మేజర్ న్యూస్:** నాగరిక జీవనానికి దూరంగా నల్లమల అడవిలో జీవనం సాగిస్తు న్న ఆదివాసీ చెంచు గిరిజను ల జీవితాలో వెలుగు తీసుకొని రావడం కోసం చేయూత అందిస్తున్నదని నైస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కొప్పుల పూర్ణచందర్ రావు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని లోతట్టు ప్రాంతమైన ఎర్ర పెంటలో 77 చెంచు కటుంబాలకు 25 కీలోల సన్న బియ్యం, పప్పు, ఆశీర్వాద్ గోధుమపిండి, చక్కెర, బెల్లం, రాగులు,సజ్జలు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రపెంట ను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడానికి దత్తత తీసుకొని గత పది నెలలుగా అనేక సేవాకార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఆదివాసీ జీవితాల్లో మార్పు కోసం కృషి చేస్తున్నామని అన్నారు. తాను ఒక అనాథ బిడ్డనని, తన చిన్నతనంలో తల్లిదండ్రులు కోల్పోయినట్లు తెలిపారు. కొంతకాలం హైదరాబాదులో పని చేశానన్నారు. తనలాంటి అనాథ బిడ్డలు అవస్థలు పడకూడదని అనాథ పిల్లలను చేరదీసి ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లాలో నైస్ అనే సంస్థ ద్వారా 250 మంది విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు భోజన, నివాస సదుపాయాలు కల్పిస్తున్నా మన్నారు. అదే విధంగా నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల లోతట్టు ప్రాంతంలో ఉంటున్న 42 ఆదివాసి చెంచు గిరిజన విద్యార్థులకు మంచి విద్యతో పాటు, అనేక సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. గత పది నెలలుగా ఎర్ర పెంటలో దాతల సహకారం నైస్ సంస్థ ద్వారా రూ. 1.5 కోట్ల వరకు ఖర్చు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. చెంచులలో రక్తహీనత లోపం నుండి బయటపడేలా న్యూట్రిషన్ ఫుడ్ ను ప్రతి నెల నాలుగు లక్షలు వెచ్చించి అందజేస్తున్నామన్నారు. ప్రతి నెల రేషన్ బ్యాగుతో పాటు 14 రకాల వస్తువులు అందజేస్తు న్నామని తెలిపారు. ఎర్ర పెంటలో 30 ఎకరాలను సేంద్రియ వ్యవసాయం చేసేందుకు ఎంపిక చేసి సాగు వారి చేత చేయిస్తున్నామని,అందుకు విజయరామ్ అనే ఒక వ్యవసాయ శాస్త్రవేత్త సహకారంతో నాలుగు ఎకరాలలో కూరగాయలు 10 ఎకరాల్లో మొక్కజొన్న పంటను పూర్తిగా సేంద్రియం చేస్తూ వారిలో మరింత అవగాహన పెంచుతు న్నామన్నారు.

## హెల్త్ సెంటర్ నిర్మాణాన్ని ఆపుదల చేయాలి ఎంపీడీవో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన




**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామంలో చేపడుతున్న హెల్త్ సెంటర్ నిర్మాణాన్ని ఆపుదల చేయాలని గ్రామస్తులు ఎంపీడీవో కార్యాలయం తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు గ్రామస్తులకు అనుగుణంగా బస్టాండ్ సమీపంలో నీ ప్రభుత్వ స్థలంలో హెల్త్ సెంటర్ నిర్మాణం చేపట్టాలని తీర్మానం చేసి కేటాయించడం జరిగింది కానీ హెల్త్ సబ్ సెంటర్ కాంట్రాక్టర్ తీర్మానించిన స్థలంలో కాకుండా క్రీడా ప్రాంగణం కు చెందిన స్థలంలో నిర్మాణం మొదలు పెట్టడం జరిగిందని ప్రజలకు దూరంగా నిర్మిస్తే అనుకూలంగా ఉండదని ఆ స్థలం ముందర గ్రామానికి చెందిన స్మశాన వాటిక ఊర చెరువు అలుగు ఉండటం వలన ప్రజలకు ఇబ్బందులు గురవుతారని ఈ విషయాన్ని గ్రామస్తులు కాంట్రాక్టర్ దృష్టికి తీసుకువచ్చిన నిర్మాణం పనులు నిలుపుదల చేయడం లేదని అధికారులు దృష్టికి వాళ్ళు తెలిపారు ఈ విషయంపై కలెక్టర్ ఎంఎల్ఏ దృష్టికి తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు సబ్ సెంటర్ నిర్మాణాన్ని ఆపకపోయినట్లయితే ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నవని హెచ్చరించారు

# ఇచ్చిన మాట ప్రకారం నేడు గిరిజన తండాలకు రోడ్డు పనులు ప్రారంభం

## - ఎమ్మెల్యే కృషికి,కృతజ్ఞతలు తెలిపిన గిరిజన తాండావాసులు.



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్ర లో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చొరవతో మిడ్జిల్ మండలంలో చౌటకుంట తండా నుండి తుల్చ్యా నాయక్ తండా వరకు బి.టి రోడ్ పనులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గిరిజన తండాలకు రోడ్లు లేక అవస్థలు పడ్డారనీ అన్నారు. గత ప్రభుత్వంలో గిరిజన తండాల సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించింది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి 9 నెలలోనే ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గత సంవత్సరం పాదయాత్రకు వచ్చినప్పుడు ఇచ్చిన మాట ప్రకారం నేడు గిరిజన తండాలకు రోడ్డు పనులు ప్రారంభించడం గిరిజనుల ఎన్నో ఏళ్ల కలను నెరవేర్చినారని తాండవాసులు ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, దోనూర్ మాజీ ఎంపిటిసి వసంతా రమేష్ నాయక్, యువ నాయకుడు సీతారాం నాయక్, మంగలిగడ్డ తండా మాజీ సర్పంచ్ మత్రు నాయక్, చౌటకుంట నాయకులు పి శ్రీను నాయక్, సీనియర్ నాయకులు ఘన్సీరామ్ నాయక్, బింగ్యా నాయక్, సతీష్ నాయక్, హేమ్లు నాయక్, మహేష్ నాయక్, జగన్ నాయక్, శంకర్ నాయక్, కాంట్రాక్టర్ రాజేందర్ నాయక్, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూ జే జిల్లా మహాసభలను విజయవంతం చేద్దాం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో ఈనెల 27న జరిగే టీయూడబ్ల్యూజే ఐజేయుజిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేద్దామని జిల్లా కన్వీనర్ నారాయణరెడ్డి కోరారు. ఊట్కూరులో బుధవారం మండల అధ్యక్షుడు వై. విఠోబ అధ్యక్షతన మండల సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రథమ మహాసభలకు ముఖ్య అతిథులుగా ప్రెస్ ఆకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపి డి.కె అరుణమ్మ, నారాయణపేట, మక్తల్ ఎమ్మెల్యేలు డాక్టర్ పర్ణిక రెడ్డి, వాకిటి శ్రీహరి, టియుడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ, కార్యదర్శి మధు గౌడ్ హాజరుకానున్నారని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు, వారి సంక్షేమం గురించి మాట్లాడడం జరుగుతుందని జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు రఘు గణప, నాయకులు శ్రీనివాస్, మధు, ప్రతాప్ రెడ్డి, అశోక్, వెంకట్ రాములు, చంద్ర ప్రకాష్, అశ్వక్, మంజుర్ అహ్మద్, శంకర్ రెడ్డి, భగవంతు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు కు తప్పిన ప్రమాదం



**రేవల్లి మేజర్ న్యూస్ :** నాగాపూర్ గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సు కు బుధవారం ప్రమాదం తప్పింది. ప్రమాదం పై స్థానికుల కథనం ప్రకారం బుధవారం ఉదయం పెద్దకొత్తపల్లి నుండి నాగర్ కర్నూల్ వేళ్ళు ఆర్టీసీ బస్సు ఎదురుగా వచ్చే వాహనానికి దారి ఇచ్చే క్రమంలో పక్కనే ఉన్న పంట పొలంలోకి వెళ్ళింది. ఆ సమయంలో బస్సు లో ఉన్నవారు భయంతో అరువగా డ్రైవర్ సమయస్ఫూర్తి తో బస్సును ఆపివేశాడు, లేదంటే బస్సు పాల్టికొట్టేది అన్నారు. బస్సు లో సుమారు నలభై మంది ప్రయాణికులు ఉన్నట్టు తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే బస్సు లోని ప్రయాణికులు బయటకి వచ్చారు. ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కపోవడం తో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన ఇద్దరి బాధిత కుటుంబాలకు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద ఒక్కొక్క కుటుంబానికి 5 వేల రూపాయల చొప్పున పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన మహేష్ గౌడ్, పరుగొల్ల బాలయ్య (75) మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శీలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి కేశవరెడ్డి వెంకటయ్య చెన్నయ్య పి తిరుపతయ్య రాములు కోదండం ఎం యాదయ్య తదితరులున్నారు.

## ఉరేసుకొని వ్యక్తి మృతి





**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉరేసుకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తపల్లి మండలంలోని ఎక్కామేడ్ గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామస్తుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన హరిజన్ చంద్రప్ప (40) మంగళవారం రాత్రి మద్యం మత్తులో స్లాబుకు వేసిన ఊయల కొండికి చీర వేసి ఉరేసు కోవడం జరిగిందన్నారు. నెల రోజుల క్రితం భార్యతో గొడవ పడగా తల్లిగారి ఇంటికి వెళ్ళిపోయిందన్నారు ఈ క్రమంలో నెలరోజులుగా మద్యానికి బానిసై రాత్రివేళ ఉరేసుకోవడం జరిగిందన్నారు మృతునికి భార్య రాములమ్మ కూతురు ఉంది.భార్య రాములమ్మ పిర్యాదు మేరకు నారాయణ పేట ఆసుపత్రికి శవ పంచనామాకు తరలించడం జరిగింది. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్ లాల్ తెలిపారు.

## 25న మాలల మహా పాదయాత్ర

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈనెల 25 నుండి మాలల మహా పాదయాత్ర నిర్వహిస్తున్నామని జాతీయ మాలమహానాడు స్టేట్ కో-ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో ఈ నెల 25 నుండి డిసెంబర్ 1 వరకు భద్రాచలం నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వరకు 16 జిల్లాల్లో 35 నియోజకవర్గాల మీదుగా 1000 కిలో మీటర్ల మాలల మహా పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. దళితులను విడదీసి విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగా ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ ఆయా రాష్ట్రాలు చేసుకోవచ్చని రాజ్యాంగ విరుద్ధమైన తీర్పు ఇచ్చిందన్నారు. తీర్పుకు నిరసనగా పాదయాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. పాదయాత్ర కొనసాగే ప్రతీ గ్రామంలో బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్లను ఎత్తేసే కుట్రలో భాగంగా క్రిమిలేయర్ విధానాన్ని తీసుకొస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుందని పేర్కొన్నారు. దళితుల ఐక్యత, అభివృద్ధి కోసం రిజర్వేషన్లను కాపాడ కోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.పెరిగిన దళితుల జనాభా దామాషా ప్రకారం 30 శాతం పెంచాలని ప్రకటనలో డిమాండ్ చేశారు. భద్రాచలంలో ప్రారంభమయ్యే పాదయాత్రకు మాలలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**వెల్దండ.మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని తిమ్మినోని పల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స పొందుతున్న రామచంద్రా రెడ్డిని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి బుధవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితి నీ అతని కొడుకు శ్రీధర్ రెడ్డి . అడిగితెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆసుపత్రి నిర్వాహకులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఎస్ వి ఆర్. సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## డయల్ 100 కి స్పందించి ఆత్మహత్య చేసుకోవడానికి వెళ్లిన వ్యక్తి ప్రాణాలు కాపాడిన పేట రూరల్ పోలీసులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ గొండ గ్రామానికి చెందిన అషఖుల శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తి కుటుంబ కలహాలతో తన తండ్రి మందలించారని జీవితంపై విరక్తి చెంది నేను చనిపోతున్నా అని రాత్రి 10:00 గంటల ప్రాంతంలో ఇంట్లో చెప్పి వెళ్లిపోయాడు. ఎంతసేపటికి కొడుకు రాకపోయేసరికి ఊర్లో అంత వెతికి చివరికి రాత్రి 10.30 గంటల సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి రూరల్ ఎస్సై రాముడు ఆదేశాల మేరకు కానిస్టేబుల్స్ ఆనందం, ప్రదీప్ కుమార్ లు వెంటనే బండగొండా గ్రామానికి చేరుకుని అతని సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా స్మశాన వాటికలో గుర్తించి పట్టుకొని అతని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి తల్లిదండ్రులైన రామ్ రెడ్డి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సై నాగరాజు



**లింగాల, మేజర్ న్యూస్:** శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని లింగాల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై నాగరాజు అన్నారు. మహబూబ్ నగర్ లో పనిచేస్తున్న నాగరాజు బదిలీపై లింగాల రాగా, ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న జగన్ వనపర్తి జిల్లా వీఆర్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పోలీస్ సిబ్బంది, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల నాయకులు నూతన ఎస్సై నాగరాజు స్వాగతం పలుకుతూ ఆయనను సన్మానించారు.

## ఎస్ఐ శంషుద్దీన్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల నూతన ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శంషుద్దీన్ ను బధువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రాం గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ జగన్ మోహన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మయ్యగౌడ్, కేశమోని శంకర్ గౌడ్, జేసీబీ వెంకటయ్య గౌడ్, గుండె శివగౌడ్, కందికంటి శ్రీనివాసులుగౌడ్, నర్సింహరెడ్డి, కుకుడాల శ్రీనివాసులు, సత్తార్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన విద్యార్థి నేతలు



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని, పోలీస్ ప్రధాన కార్యాలయం, ఎస్పీ కార్యాలయం ఆవరణలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరంలో టిజివిపి జిల్లా అధ్యక్షుడు రవియాదవ్ ఆధ్వర్యంలో, నలభై మంది పాల్గొని, రక్త దానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన విద్యార్థి సంఘాలను ఉద్దేశించి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ, రక్తదానం ప్రాణదానం, రక్తదానంపై అపోహలు వద్దని జిల్లా ఎస్పీ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరులైన పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబాలకు పోలీస్ శాఖ తరపున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వనపర్తి జిల్లా విద్యార్థి సంఘం నేతలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## మాదిగల ధర్మ యుద్ధ మహాసభలను జయప్రదం చేయండి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మాదిగల ధర్మ యుద్ధ జిల్లా మహాసభలు ఈనెల 30 న జడ్చర్లలో జరుగు సభలను విజయవంతం చేయాలని మండల కన్వీనర్ అద్దాకుల పవన్ కళ్యాణ్ కోరారు ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని కావున మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు మాదిగ ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని జాతి కోసం ఎస్సీ వర్గీకరణ అమలు కోసం తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్నకేశవులు మాదిగ గట్టు మాదిగ రాజేందర్ మాదిగ చెన్నయ్య మాదిగ శరత్ మాదిగ శివ మాదిగ రామకృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మాలల ఆత్మగౌరవ సభ - హలో మాల చలో నాగర్ కర్నూల్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో ఆదివారం రోజు మధ్యాహ్నం 2గంటలకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నాగర్ కర్నూల్ జడ్పిహెచ్ఎస్ బాలుర గ్రౌండ్లో నిర్వహించే సభకు మిడ్జిల్ మండలం లో కరపత్రం రిలీజ్ చేశారు . ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక మిడ్జిల్ మండలం అధ్యక్షుడు పట్నం బంగారు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా వేముల నందం, దోనూరు చెన్నకేశవులు మాట్లాడుతూ మనపై జరుగుతున్న అన్యాయాలను తిప్పికొట్టే విధంగా సభకు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లకుమాల చెన్నయ్య, కృష్ణయ్య, యాదయ్య, నాగరాజు, రామకృష్ణ ,శివకృష్ణ, శ్రీశైలం, రాము, విష్ణు కుమార్, సురేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** గద్వాల్ జిల్లా ఐజ మండల కేంద్రంలో మదనాపురం మండలం దంతనూర్ గ్రామానికి చెందిన %రాజా% వైస్ చైర్మన్ శ్రీనివాస్ కూతురి వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన మదనాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డె రాములు, హనుమాన్ రావు, నాగన్న యాదవ్, వాకిటి సత్యం, కొండన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్య నిర్వాహక ఇంజనీర్ ఇంట్రా,గ్రిడ్ కార్యాలయాలను సందర్శించిన కలెక్టర్




**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మిషన్ భగీరథ కార్య నిర్వాహక ఇంజనీర్ ఇంట్రా,గ్రిడ్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం సందర్శించారు. మిషన్ భగీరథ ఇంట్రా,గ్రిడ్ కార్య నిర్వాహక కార్యాలయాలు, సిబ్బంది, పని తీరు గురించి తెలుసుకున్నారు.మిషన్ భగీరథ కార్య నిర్వాహక ఇంజనీర్ ఇంట్రా కార్యాలయంలో నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఆఫ్ లేబరెటరీస్ ప్రమాణాలు ప్రకారం 9 లక్షల రూ.లతో ఆధునీకరించిన జిల్లా లేబరెటరీ ని కలెక్టర్ పరిశీలించారు. ఈ జిల్లా లేబరేటరీ ద్వారా మిషన్ భగీరథ సోర్స్ ద్వారా సరఫరా జరుగుతున్న ఇంట్రా,గ్రిడ్,గ్రామ పంచాయతీల ద్వారా సరఫరా జరుగుతున్న రక్షిత మంచి నీరు శాంపిల్స్ సేకరించి నీటి నాణ్యత ను పరీక్షించడం జరుగుతుందని అధికారులు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ మంచి నీటి సరఫరాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని,మంచి నీటి సరఫరాలో లీకేజిలు, మరమ్మత్తులు ఉంటే వెంటనే అరికట్టి పరిష్కారం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌తో మిషన్ భగీరథ ఎస్.ఈ. జగన్మోహన్, మిషన్ భగీరథ కార్యనిర్వహక ఇంజినీర్‌లు (ఇంట్రా,గ్రిడ్) పుల్లా రెడ్డి,వెంకట రెడ్డి,తదితరులు ఉన్నారు.

## విజేలకు ప్రశంసా ఫత్రాలను అందించిన ఎమ్మెల్యే



**అచంపేట మేజర్‌న్యూస్:** తెలంగాణ ఫ్లయింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫోర్త్ సీనియర్ నేషనల్ ఫ్లయింగ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో విజేతలుగా నిలిచిన అచ్చంపేట పట్టణంలో గౌతమి డిజిటల్ టెక్నాలజీ స్కూల్ విద్యార్థులులకు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రశంస పత్రం సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ చదువుతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని,ప్రతి ఒక్క విద్యార్థి కూడా చదువు పైన ప్రత్యేక దృష్టి పెట్టి బాగా చదువుకొని పునర్ శిఖరాలకు చేరాలని విద్యార్థులకు కోరారు.ఉన్నతమైన చదువుతూనే ఈరోజు నేను ఎమ్మెల్యేను కాగలిగానని అన్నారు.ప్రస్తుతం ఉన్న డిజిటల్ టెక్నాలజీ రంగంలో విద్యార్థులు మరింతగా శ్రద్ధ పెట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని మొదటి స్థానంలో నిలవాలని కోరారు. వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన అభ్యర్థులను అభినందించి వారికి సర్టిఫికెట్లు బహుమతుల ప్రధాన ఉత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో గౌతమి స్కూల్ యాజమాన్యం పోకల మనోహర్, గౌతమి స్కూల్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, డైరెక్టర్ రాజేష్, శరత్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జోర్ జోర్ గా భారత్ బెంజ్ టిప్పర్లు

### - గుంతలమయంగా మారిన రోడ్లు

### - ఓవర్ లోడ్ కంకర నే కారణం



**మిడ్జిల్ మేజర్ న్యూస్** :మిడ్జిల్ మండల పరిధి లోని బైరంపల్లి, కంచనపల్లి గ్రామాల మధ్యలో ఉన్న చేద్గట్ గుట్ట నుండి భారత్ బెంజ్ టిప్పర్ల ద్వారా ఓవర్ లోడ్ కంకర వేసుకుని వెళుండడం వల్ల బైరంపల్లి గ్రామంలోని రోడ్లు పూర్తిగా పనికి రాకుండా గుంతల మయంగా మారిపోయాయి. గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాల కారణంగా మోటార్ సైకిళ్ళు,వాహనాలు నడవలేక పోతున్నాయి. ఊర్లో ఉన్న గర్బిణి స్త్రీలు,వ్యవసాయ పొలాలకు వెళ్ళే వారు ప్రమాదవశాత్తూ ప్రమాదాలు జరిగితే వైద్యసేవాలు అందడానికి, అవసరానికి అంబులెన్స్ రావడానికి రాకపోకలకు ఇబ్బంది గా ఉంది. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని బైరంపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# రక్తదానం ప్రాణదానం రక్తదానంపై అపోహలు వద్దు : జిల్లా ఎస్పీ



**నారాయణపేట ప్రతినిధి మేజర్‌న్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సాయంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రారంభించారు. ఈ రక్తదాన కార్యక్రమంలో పోలీసులతో పాటు యువకులు మొత్తం 35 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరులైన పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ.వారి కుటుంబాలకు పోలీస్ శాఖ తరుపున ప్రగాఢ సంతాపన్ని ప్రకటించారు. అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం సంఘవిద్రోహశక్తులచే పోరాడి ప్రాణత్యాగాలు చేశారన్నారు. వారి త్యాగాలను వెలకట్టలేనివని కొనియాడారు. అలాగే థలసేమియా, క్యాన్సర్, మెడికల్ ఎమర్జెన్సీ పేషంట్లు, బ్లడ్ కేన్సర్ రోగులు, హిమోఫీలియా, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి,తదితరజబ్బులతోబాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని ఎస్పీ గారు అన్నారు. రక్తదానం మహాదానమని, రక్తదానంపై అపోహలు వద్దన్నారు. అనంతరం రక్తదానం చేసిన పోలీసులను, యువకులను విద్యార్థులను ఎస్పీ అభినందించి ఫ్రూట్స్, బ్లడ్ డోనర్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ రక్తదాన కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్, ఆర్ ఐ. నరసింహ, సీఐ లు శివ శంకర్, రామ్ లాల్ ఎస్సై లు, వెంకటేశ్వర్లు, రాములు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది, రక్త దాతలు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జగద్గురు దేవేంద్ర చార్య ఆలయంలో ప్రత్యేక పూజలు

### - దివ్య ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**అమరచింత, మేజర్ న్యూస్:** విశ్వకర్మ జగద్గురు శ్రీ దేవేందర్ దేవేంద్రచార్య మహాస్వామి 72వ దివ్య ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూరులో బుధవారం శ్రీ దేవేంద్రచార్య స్వామి మఠం లో కార్యనిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. ఈనెల 21 నుంచి మూడు రోజులపాటు దివ్య ఆరాధన మహోత్సవముల సందర్భంగా పూజలను నిర్వహించారు. బుధవారం జరిగిన ముగింపు దివ్య ఆరాధన మహోత్సవంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,అమ్మాపూర్ సంస్థానాధీశుల వారసులు శ్రీరామ్ భూపాల్ లు హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతి ఏటా నాగల్ కడుమూరులోని జగద్గురు దేవేంద్రాచార్య ఆలయంలో మఠాధిపతులు, కార్యనిర్వహకుల ఆధ్వర్యంలో దివ్య ఆరాధన మహోత్సవములు జరుగుచున్నవి. ఆలయంలో దేవేంద్ర స్వాముల కు పంచామృతాభిషేకం, విశేషార్చనలు, హోమం, మహా పూజలలో వాకిటి శ్రీహరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. శ్రీ గాయత్రి పీఠాధిస్వరులు జగద్గురు శ్రీ కాతేంద్ర స్వామి, శ్రీ కాళికాంబ ఉపాసకులు గుండెపల్లి నరేష్ ఆచార్యులు, మఠాధిపతులు శ్రీ నరసింహ చార్య స్వామి, నవీన ఆచార్యులు ఆధ్వర్యంలో మూడు రోజులపాటు దేవేంద్ర ఆచార్య స్వామి మటంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్ గ్రామ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, ఆలయ ప్రెసిడెంట్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, కల్వల చంద్రకాంత్, వెంకటేష్, మహమూద్, మాజీ ఎంపీటీసీ తిరుమలేష్, శివుడు, వెంకటాచారి,పాషా తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన కస్తూర్బా బాలికల పాఠశాల ప్రహరీ గోడ





**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రం సమీపంలో నూతనంగా నిర్మించిన కస్తూర్బా పాఠశాల యొక్క ప్రహరీ గోడ అప్పుడే పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ప్రస్తుత వర్షాకాలంలో వర్షపు నీరు చేరి ప్రహరీ గోడకు సంబంధించిన బేస్ పూర్తిగా కొట్టుకపోవడంతో పిల్లర్ల సహాయంతో ఉన్న గోడ ప్రమాదకర స్థితిలో ఉంది.అందువల్ల పాఠశాల భవనంలోకి దుండగులు, అడవి మృగాలు వచ్చే ప్రమాదం ఉండడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు భయప్రాంతాలకు గురవుతున్నారు. గుత్తేదారుడు నిర్మాణ సమయంలో ప్రహరి గోడకు సంబంధించిన పునాది రాయి వేయకుండా, తాత్కాలికంగా భవనం చుట్టూ మట్టి పోసి దానిపై పిన్త్ భీమ్ ఏర్పాటుచేసి నాసిరకంగా గోడను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే భవననికి సంబంధించిన డ్రైనేజీ సరైన రీతిలో కట్టకపోవడం వల్ల కూడా ప్రహరీ గోడ చుట్టూ మురుగునీరు చేరుకొని పూర్తిస్థాయిలో ప్రహరీ గోడ శిథిలావస్థకు చేరింది. దీంతో తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన ప్రహరీ గోడ పరిశీలించి పునర్మాణం చేపట్టాలని కోరారు.

## గుడిగండ్లలో సీసిఐ కేంద్రం ప్రారంభం

### - పత్తి క్వింటాలు ధర రూ.7521




**మఖ్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడిగండ్ల వద్ద లక్ష్మీ దుర్గ జిన్నింగ్ మిల్ లో బుధవారం పత్తి కొనుగోలు కేంద్రం సిసిఐ సెంటర్ ను ప్రారంభించినట్లు మార్కెట్ సెక్రటరీ చంద్రశేఖర్ తెలిపారు. పత్తి క్వింటాల్ ధర 7,521 రూపాయలు ఉందని, తేమశాతం 8 నుంచి 12 ఉండేలాగా రైతులు చూసుకోవాలని సూచించారు. మక్తల్ నియోజవర్గ పరిధిలోని పత్తి రైతులు గుడిగండ్ల వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సిసిఎస్ సెంటర్ కు పత్తి తీసుకువచ్చి ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధరను పొందాలని కోరారు. కార్యక్రమంలో సిసి అధికారి రవి, క్రిష్ణారెడ్డి, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456